



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 30, మే, 2025





## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను
# పకడ్బందీగా అమలు చేయాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


వివరాలు 7 లో..


ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- వానాకాలం ముందస్తు సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



# తొలిబడి అమ్మ వడి..
# మలి బడి అంగన్వాడి బడి

భద్రాద్రికొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం మంత్రి పాత కొత్తగూడెం నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద రూ 6.50 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని  సాంబశివరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్ లో  ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ వారు రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం  వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.


2లో


- ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం
- అంగన్వాడీ టీచర్లకు రూ 2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్
- త్వరలోనే  ఆశా వర్కర్లకు జీతాల పెంపు..
- చిన్న, చిరు ఉద్యోగస్తుల కష్టాలు కన్నీళ్లు తుడవటమే ప్రభుత్వ లక్ష్యం
- మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు రూ  4000 లు
- చదువు ద్వారానే ఆడపిల్లల అభివృద్ధి సాధ్యం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ధన సరి సీతక్క

## రోడ్డు పనుల్లో
# జాప్యం..

- ప్రయాణించేందుకు అవస్థలు పడుతున్న వాహనదారులు
- ప్రజల సమస్యలను పట్టించుకోని కాంట్రాక్టర్, రోడ్డు భవనాల శాఖ, ఇంజనీరింగ్ అధికారులు
- అసంపూర్తిగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు
- చినుకు పడితే రహదారిపై భారీగా నిలుస్తున్న వర్షపు నీరు
- ఇళ్లలోకి చేరుతున్న వర్షపు నీరు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) : జూలూరుపాడు నుంచి పాపకొల్లు వెళ్లే రహదారి విస్తరణ పనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేయడంతో రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది.వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు.జడలు చింత గ్రామంలో రోడ్డు విస్తీర్ణంలో భాగంగా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేశారు. దీంతో గ్రామంలో రోడ్డు ఎక్కువ ఎత్తులో ఉండటం వలన ఇళ్లలోకి నీరు చేరుతుంది.రోడ్డు విస్తీర్ణ పనుల్లో మట్టిని తోలి పనులను నిలిపివేశారు.ఎత్తుగా నిర్మించిన రహదారికి వర్షపు నీరు పోయేందుకు ఇరువైపులా కాంట్రాక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.


2వ పేజీలో...


## రూ 200 కోట్లతో
# ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

- ఫలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి
- సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు..
- ముళ్ళపూడి వెంకటేశ్వరావు


4వ పేజీలో...




# తొలిబడి అమ్మ వడి.. మలి బడి అంగన్వాడి బడి










మొదటి పేజీ తరువాయి

అనంతరం మంత్రి మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాల్లో 50 వేల 269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల జబ్బులు, పౌష్టికాహార లోపం తలెత్తుతుందన్నారు. వాటిని 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్ తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఒక్కో ప్యాకెట్లో 15 చిక్కిలు ఉంటాయని రోజుకు ఒక చిక్కి తిండటం ద్వారా ఆడపిల్లలు నెలసరి టైం లో వచ్చే సమస్యలను, రక్తహీనతను తగ్గించి, శక్తిని పెంపొంచే విధంగా ఈ చెక్కిలు ఉంటాయని మంత్రి తెలిపారు. ఆడపిల్లను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, గౌరవిద్దాం.. వారిని ప్రోత్సహించి లక్ష్యాలను సాధిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు.అంగన్వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృధా చేయకుండా అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఏక రూప దుస్తులను అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణీ స్త్రీలు కింద కూర్చోకుండా అన్ని అంగన్వాడి కేంద్రాలలో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న బాలామృతం కొంత మార్చి పిల్లలు ఇష్టంగా తినే విధంగా, రుచికరమైన పదార్థాలను వాళ్ల ఆరోగ్యాన్ని పెంపొందించి బలంగా తయారయ్యాలాగా అందిస్తామన్నారు. అంగన్వాడి సెంటర్ల నుండి దేశ భవిష్యత్ నిర్మాణం అవుతదని మంత్రి అన్నారు. అంగన్వాడి టీచర్లు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలు, పెయింటింగ్ ఇటువంటి వాటి ద్వారా పాఠాలు బోధించాలన్నారు. జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ వారు తయారుచేసిన వేస్ట్ నుండి బెస్ట్ చాలా ఆకర్షించిందని వాటిని రాష్ట్రవ్యాప్తంగా చూపెడతామన్నారు. మొట్టమొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు నెలరోజుల వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 2 లక్షలు అందించడానికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు. చిన్న చిరు ఉద్యోగుల కష్టాలు కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. రాబోయే కాలంలో ఆశ వర్కర్ల జీతాల పెంపు, రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందే విధంగా ఉద్యోగస్తులు సహకరించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అమ్మ, నాన్న, ఉపాధ్యాయులు ఈ ముగ్గురు మాత్రమే కీలకమని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు రూ 4 వేలను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లితండ్రులు లేని పిల్లలు బాధపడొద్దని ఇంత పెద్ద ప్రభుత్వం మీ వెంట ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద జిల్లాకు మంజూరు అయిన రూ 74 లక్షల 64 వేల చెక్కును పిల్లలకు మంత్రి అందజేశారు. అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ 2లక్షలు ఆమోదానికి కృషిచేసిన మంత్రి సీతక్కను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు అంగన్వాడీ టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, జిల్లా అధికారులు, అంగన్వాడి టీచర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్యులూ.. మీ సామర్థ్యం నిరూపించుకోండి

**చిన్నచిన్న వ్యాధులకు మన వద్దే వైద్యం చేయండి**

**సింగరేణి వైద్య విభాగానికి ఏటా రూ 400 కోట్ల వ్యయం**

**అన్ని కేసులను రిఫరల్ కి పంపితే ఇక మన నైపుణ్యత ఏమిటి?**

**సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించండి**

**కోవిడ్ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలి**

**వైద్యాధికారుల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని సింగరేణి వైద్య శాఖ పై ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో రూ 30 కోట్లు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ 100 కోట్లకు చేరాయన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా రూ 400 కోట్లను వెచ్చిస్తోందని, ఆసుపత్రులను ఆధునికీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి లో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు. గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యాలపై ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో జాప్యం..

మొదటి పేజీ తరువాయి




జూలూరుపాడు మండల కేంద్రం పట్టణాలకు దీటుగా ఉండాలని గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహించిన దురిశెట్టి అనుదీప్ డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి రూ 5 కోట్ల 22 లక్షలను మంజూరు చేశారు. ఈ నిధులతో సెంట్రల్ లైటింగ్, డివైడర్, ఐరన్ గ్రిల్స్, సైడ్ డ్రైనేజ్ లు నిర్మించారు. డి ఎం ఎఫ్ టి నిధులలో రూ 88 లక్షల నిధులు మిగిలాయి. జూలూరుపాడు మండల కేంద్రం నుంచి పాపకొల్లు గ్రామం వరకు 3.4 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తీర్ణ పనులు ప్రారంభించేందుకు రూ 4కోట్ల 12 లక్షలు మంజూరయ్యాయి. మొత్తం రూ 5కోట్లతో జూలూరుపాడు, పాపకొల్లు గ్రామాల మధ్య 800 మీటర్ల సిసి రోడ్డు, 2.2 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాల్సి ఉండగా జాప్యం చేస్తున్నారు. ప్రధాన రహదారి వద్ద నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్ జూలూరుపాడు ఊరికి వెలపల 600 మీటర్ల వరకు రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన రోడ్డు భవనాలశాఖ అధికారులు రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. జూలూరుపాడు నుంచి మారుమూల సుమారు 20 గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు నిలిపివేయడంతో రైతులు, ఆటో, ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సత్వరమే జిల్లా అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిపివేసిన రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కాచన పల్లి అమరవీరులకు విప్లవ జోహార్లు

## గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలం కాచినపల్లి అమరవీరులకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణలు విప్లవ జోహార్లు అర్పించారు. కాచినపల్లి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరత్వం పొందిన విప్లవ వీరులకు 34 ఏళ్ల నిండినాయని, వారిని నేటి యువత గుండెల నిండా నింపుకుని స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని వారు తెలిపారు. ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎల్లన్న భవనంలో కాచనపల్లి అమరవీరుల చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గుండెలనిండా హత్తుకొని మనసు స్ఫూర్తిగా స్మరించుకోవాల్సిన వారు నాటి కాచినపల్లి అమరవీరులని తెలిపారు. 1991 మే నెల 29న కోటన్న,నంబూరి సీతారామారావు,సూసేన, చింత లక్ష్మి,నోముల పరశురాములు ఈ ఐదుగురిని ఆనాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గుండాల మండలం కాచినపల్లి అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్లో హత్యగావించబడ్డారని,ప్రజా ఉ ద్య వ ం కా ం ల న ం అంతమొందించి విప్లవ రాజకీయ పార్టీలను నామరూపాలు లేకుండా చేద్దామని అనుకున్న పోలీసులు కలలు కలలుగానే మిగిలాయని తెలిపారు. అజ్ఞాత దళ కమాండర్ గా కోటన్న,రైతుకులి సంఘం నాయకుడిగా నంబూరు సీతారామారావు, మహిళా సంఘం నాయకురాలిగా కామ్రేడ్ సుశీల, ప్రజాప్రతినిధులుగా చింత లక్ష్మి,నోముల పరశురాములు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాభిమానాన్నిచూరగొన్నారని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఇప్పటి బిజెపి ప్రభుత్వం గానీ ఆపరేషన్ కగారు పేరుతో దేశద్రోహులను వెంటాడి వేటాడినట్టు నేడు మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 27 మందిని అతి కిరాతకంగా కాల్చి చంపారని కుటుంబ సభ్యులకు చివరి చూపు లేకుండా చేశారని వారన్నారు. అమరవీరుల త్యాగాలు వృధా కావని వారి ఆశయాన్ని నేటి విప్లవ వీరులు కొనసాగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎదలపల్లి సావిత్రి,టియు సిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి రంజాన్, బొల్లి రవి,సంపత్, పాండు తదితరులు పాల్గొని కాచన పల్లి అమరవీరులకు జోహార్లు అర్పించారు.

# ఆకస్మికంగా ఎరువుల దుకాణాల తనిఖీ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** గుండాల సీఐ రవీందర్, ఎస్సై సైదా రాహుఫ్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ తో కలిసి గురువారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా విత్తనాలు, పురుగుమందులు, ఎరువులను తనిఖీ చేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు తగు సూచనలు చేశారు.

# అమరవీరుల ఆశయాలను సాధిస్తాం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** కాచినపల్లి అమరవీరులు కోటన్న, నంబూరి సీతారాములు, పరుశురాములు, సుసెనక్క, చింతా లక్ష్మక్క లను నాటి ప్రభుత్వం పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ చేసి చంపిందని న్యూ డెమోక్రసీ నాయకులు పేర్కొన్నారు. వారి ఆశయాలను సాధిస్తామని అన్నారు. గురువారం కాచినపల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. 1991 మే 29న వారు హత్య చేయబడ్డారని 34 ఏళ్లు అయినా ఇంకా వారి స్మృతులు ఉద్యమాల ద్వారా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల నాయకులు గుగులోతు రామచందర్, మాజీ దళనేత గణేష్, దుస్రు తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి వనమా, వనమా రాఘవ





**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ ఇటీవల గుండెపోటుతో హఠాత్ మరణం చెందారు. ఈ క్రమంలో మదన్ లాల్ స్వగ్రామమైన ఈర్లపూడి వారి స్వగృహానికి గురువారం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బానోత్ మదన్ లాల్ తనకు మంచి మిత్రుడని ఎంతో ఆప్యాయమైన మిత్రుని కోల్పోయనని ఆవేదన వ్యక్తం చేసారు. మదన్ లాల్ మరణం వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్కె అన్వర్ భాష, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మాజీ ఉర్దూగర్ డైరక్టర్ మజీద్, బొందుగల శ్రీధర్, ఏనుగుల శ్రీను, కోయాడ శ్రీను, రాజేందర్, లచ్చిరాం, చిన్న శ్రీను, మైను, అక్బర్, గొడ్ల శ్రీను, రాజు తదితరులు ఉన్నారు.

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు సన్మానం

## పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** మండలంపరిధిలోని కిన్నెరసానిలో ఆదివాసి శిక్షణా తరగతుల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ,స్త్రీ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం కిన్నెరసానిలో ఆదివాసి అవగాహన కార్యక్రమము అనంతరం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువా, బొకేలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, మండల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలిగ మహేష్, పైడిపల్లి మహేష్,ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, అడ్వకేట్ శివారెడ్డి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్లసుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, ఎర్రంశెట్టి మధు, మాలోత్ కోటి నాయక్, హెచ్ మధు, సందు ప్రభాకర్, ఎస్కే బాషా కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించిన ప్రో కోదండరాం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచలోని కిన్నెరసాని, గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన గిరిజన రాజకీయ శిక్షణ తరగతులను ప్రో. కో ద ం డ రా ం గురువారంప్రారంభించి గిరిజన చట్టాల గురించి బోధించారు. ఈ సందర్బంగా తెలంగాణా జనసమితి, గిరిజనులు కోదండరామ్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిద్దులు, రామనాదమ్, బి.దేవదానం,కరుణాకర్రెడ్డి,లాయర్ ఆంజనేయులు ప్రభాకరెడ్డి, బాబు, మదు,స్టన్, భరత్, రాము, కుమార్ పాల్గొన్నారు.

# యువత క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

## ఆన్లైన్ గేమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు తెలుపవద్దు : సీఐ ఇంద్రసేనారెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** యువత క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్నాయని యువత అత్యాశకు పోయి బెట్టింగులకు పాల్పడి అడ్డదారిలో సులభంగా డబ్బులు సంపాదించవచ్చనే ఆలోచనలు విరమించుకోవాలన్నారు. బెట్టింగ్ లలో సర్వం కోల్పోయి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆన్లైన్ గేమ్ లు,చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత చదువులు చదివి వారి ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కొరకు దోహదపడుతూ యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలుతెలియని వ్యక్తులకు ఫోన్ లో తమ వ్యక్తిగత బ్యాంక్, ఆధార్,ఓటిపి వివరాలను తెలుపవద్దని అన్నారు. తెలియని వ్యక్తులు ఫోన్ నెంబర్లతో మాట్లాడి తమ బ్యాంకు ఖాతాలోని నగదును అపహరించే అవకాశం ఉంటుందని వ్యక్తిగత వివరాలను ప్రజలు గొప్పంగా ఉంచుకోవాలని సూచించారు.

# గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్) –** మండలపరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా గురువారం సమర్పించారు. గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.హాథిరామ్ నాయక్ గ్రామ కమిటీ సభ్యులు బానోత్ సాములు నాయక్ ,బుర్ర ధర్మయ్యా గౌడ్ ,బొమ్మెర్ల ప్రసాద్ ,నల్లమసు రాజన్న ,రత్నా నాయక్ మేళతాళాలతో ,అంగరంగా వైభవంగా డీజే నృత్యాలతో మహిళలు అమ్మవారికి ఇష్టమైన పాయసం గుగ్గిలు ఇష్టమైన ఆహార పదార్థాలు బోనం తీసుకొని సమర్పించారు. గ్రామ పెద్దలు, మహిళలూ, యువతి ,యువకులు వర్గాలవారిగా వెళ్ళి బోనాలు సమర్పించారు. అమ్మ వారికి యాటలు కోళ్లు సమర్పించారు. పంటలు బాగా పండాలని, ఊరి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, అమ్మ వారి ఆశీస్సులు గ్రామ ప్రజల పై ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, నాయకులు శంకర్ .హేమచంద్ర నాయక్, హరికిషన్ ,బాలాజీ ,రవి కుమార్, ప్రభాకర్ ,రమేష్ ,పార్వతీ ,జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 30, మే, 2025

# విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన డిఎస్పి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – టేకులపల్లి మండలం లోని విత్తన దుకాణాలను ఇల్లందు డిఎస్ పి చంద్ర భాను గురువారం తనిఖీ చేశారు. విత్తన దుకాణాలు, లైసెన్స్, విత్తన అమ్మకాల పెర్మిషన్ కాపీఎఫ్ఒఆర్ ఎంసి, గత సంవత్సరం అమ్మకాలు జరిపిన, విత్తనాలు షాప్‌లో ఉంచి అమ్ముతారా అనే విషయాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలో టేకులపల్లి సిఐ తాటిపాముల.సురేష్, ఎస్ ఐ.ఎరాజేందర్, మండలం వ్యవసాయ అధికారి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోతినేని వెంకటరావును పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కమ్మ సంఘం నాయకుడు పోతినేని శ్రీరామ వెంకటరావును తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతమైన చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లాలని చికిత్సకి సంబంధించిన అన్ని సౌకర్యాలు తను ఏర్పాటు చేస్తానని మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, యువ నాయకుడు పైడి సాయికుమార్, యం ఆర్ పి యస్ నాయకులు తిరువిధుల జేమ్స్ తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం కిన్నెరసాని నుంచి తమ నివాసానికి తిరిగి వస్తున్న సమయంలో జగన్నాధపురం అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగిన దృశ్యాన్ని గమనించారు. ఆ ప్రమాదంలో ములకలపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి గాయపడి రోడ్డుపై పడిపోయి ఉండగా క్షణం ఆలస్యం చేయకుండా తాము ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి గాయపడిన వ్యక్తిని స్వయంగా తమ వాహనంలో ఎక్కించి ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ వ్యక్తికి వెంటనే వైద్యం అందేలా చూసి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు.

# దళితుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

### మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**– దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్ పేర్కొన్నారు. గురువారం కొత్తగూడెం సింగరేణి గెస్ట్ హౌస్ లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరివపల్లి శ్రీనివాస్ నాయకత్వంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ దళితరత్న అవార్డు గ్రహీతలు కుక్క ముడి సంపత్, దేవరకొండ కిరణ్ లకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కి కృషి చేస్తుందని అవార్డు గ్రహీతలు దళితుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా చేస్తున్న సామాజిక ఉద్యమాలకు దళితుల పక్షాన నిలబడి వారికి సేవ దళితుల అభివృద్ధికి సేవ చేస్తామని ఈ అవకాశం కల్పించిన ఎంపీ బలరాం నాయక్ కి డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్కి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర శ్రీనివాస్ షెడ్యూల్ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు, ఎనుగంటి శ్రీనివాస్ కందె రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన స్మశాన వాటిక రహదారి పనులు

### పట్టించుకోని మునిసిపల్ పాలకులు

### జాడ లేని మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్



**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)** – ఇల్లందు పట్టణ పరిధిలోని 2వ వార్డులో నెలకొని ఉన్న స్మశాన వాటిక రహదారి పనులు నిలిచిపోవడంతో మూడు నాలుగు వార్డులలో ని మృతులను ఈ దారి గుండా తీసుకుపోవడానికి వీలు లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ ఆవేదన చెందుతున్నారు. వచ్చేది వర్షాకాలం, ఈ సీజన్లో వర్షాలు పడితే మొత్తం నీరంతా ఉప్పొంగిపోయి ప్రజలు అటువైపు నడవలేక శవాలను తరలించలేక అక్కడే ఆగిపోయి పలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని మూడు నాలుగు వార్డు ప్రజలు గోగ్గోలు పెడుతున్నారు. గతంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి రూ 5 లక్షలు కేటాయించి అటువైపు ఇటువైపు సిమెంటు కంకరతో లెవలింగులను పూర్తి చేశారు. సింగరేణి యాజమాన్యానికి ప్రజలు దరఖాస్తు చేసుకుని అభ్యర్థించడంతో స్మశానా దారికి అటు ఇటు వైపు నిర్మించిన లెవలింగ్ పై ఇనుప బ్రిడ్జి మాదిరిగా వేసి వదిలారు. దానిపై ఇనుప షీటును వేస్తే మూడు నాలుగు వార్డులలో మృతులను తీసుకువెళ్లేందుకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. వార్డు ప్రజలు సింగరేణి అధికారుల వద్దకు వెళ్లి ఆ బ్రిడ్జి పైన ఇనుపషీట్ ను వేయాల్సింది గా కోరడంతో షీటు లేదని వారు అన్నట్టు ఆ ప్రజలు తెలిపారు. ఇల్లందు మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్దకు వెళ్లి అయ్యా జనరల్ ఫండ్ నుండి మరో రూ 5 లక్షలు తీసి రెండో వార్డులోని స్మశాన వాటిక ఇనుప బ్రిడ్జిపై ఇనుప షీట్ వేయాల్సిందిగా అవార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి కోరినప్పటికీ ఉలుకు పలుకు లేదని ఆమె విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ అధికారులు పట్టించుకోవడంలేదని ఇల్లందు మున్సిపల్ కార్యాలయానికి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న జాయింట్ కలెక్టర్ జాడ పత్తా లేకపోవడంతో ఈ సమస్య ఎండమావిగానే ఉందని మాజీ కౌన్సిలర్ పద్మావతి వాపోయారు. ఇల్లందు మున్సిపల్ కార్యాలయానికి స్పెషల్ ఆఫీసర్ గా జాయింట్ కలెక్టర్ నియామకమైనప్పటినుండి మున్సిపల్ కార్యాలయానికి రావడం బంద్ చేయడంతో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆమె తెలిపారు. రాబోయే కాలం వర్షాకాలం అని ఇప్పుడే వర్షాలు మెండుగా పడుతున్న తరుణంలో జూన్ వర్షాకాలంలో పరిస్థితి గోరంగా ఉంటుందని స్మశానకకు పోయే దారి వర్షం నీటితో ఉప్పొంగిపోయి స్మశాన వాటిక రాకపోకలకు పలు ఇబ్బందులు ఎదురయి మృతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించాలని ఆమె అధికారులను కోరారు. ఇనుప బ్రిడ్జి ఇచ్చిన సింగరేణి దాత ఇనప షీటును వేయకుండా వదిలి వేశారని, రూ 5 లక్షలు మంజూరు చేసి పని ప్రారంభించి సగం పనులు చేసి వదిలిపెట్టిన ఇల్లందు మునిసిపల్ పాలకమండలి పట్టించుకోక పోవడంతోస్మశాన వాటిక రహదారి పనులు నిలిచిపోయాయని, రానున్న వర్షాకాలంలో స్మశాన వాటిక రహదారి పరిస్థితి అగమ్య గోచారంగా మారకముందే పనులు చేపట్టి మృతుల కుటుంబాల ఇబ్బందులు తొలగించాలని అవార్డు ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం రాకముందే ఇల్లందు మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ యుద్ధ ప్రాతిపదికి న స్మశాన వాటిక రహదారి బ్రిడ్జిపై ఇనుప షీటును పరిచి మూడు నాలుగు వార్డు ప్రజలు వచ్చే ఈ స్మశాన వాటిక రహదారి ఇబ్బందులను తొలగించాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ పాలకమండలి స్పెషల్ ఆఫీసర్ అయిన జాయింట్ కలెక్టర్ పట్టించుకోని ఈ ఇబ్బందులను తొలగిస్తారని ఆశిద్దాం.

# రూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

### ఫలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి

### సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు..

### ముళ్ళపూడి వెంకటేశ్వరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – అశ్వరావుపేట నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి ప్రధానంగా నిలిచింది. ఈ సందర్భంగా ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమకారుడు దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అశ్వరావుపేట మారుమూల ప్రాంతాల విద్యార్థుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జారే చేస్తున్న కృషి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అని అన్నారు. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందను న్నారన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా తమ నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన శాసనసభ్యులు జారే ఆదినారాయణ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరావు, భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలతరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషం. ఇది నియోజకవర్గ నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు తర తరాల వరకు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ముళ్ళపూడి వెంకటేశ్వరావు తెలిపారు.

# హజ్ కమిటీ ఆధ్వర్యంలో సివిల్స్‌కు ఉచిత శిక్షణ

### గడువు తేదీ జూన్ 21

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**– 2026లో జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులకు ముంబైలోని హజ్ కమిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న "హజ్ హౌస్ రెసిడెన్షియల్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ " వారు అందిస్తున్న ఉచిత శిక్షణను పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క ఉచిత శిక్షణ పొందేందుకు గాను సదరు సంస్థ వారు జులై 13న హైదరాబాద్‌లో అర్హత పరీక్ష నిర్వహించబడుతుందని, అర్హత పరీక్షలో మెరిట్ సాధించిన వారికి ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణతో భోజన, వసతి సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను జూన్ 21 లోపు వెబ్‌సైట్‌లో రూ 100 పరీక్ష రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ముస్లింలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# ఉపాధి హామీ కూలీలు అందరికీ పనులు కల్పించాలి

## - పనిచేసిన వారికి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## -వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంఎల్ వర్కింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఆదినారాయణ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఉపాధి హామీ కూలీలందరికీ పనులు కల్పించి వారికి రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంఎల్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం కొత్తూరు లో జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కూలీల కోసం వచ్చిన పథకం అని దీనిని కాంగ్రెస్ యూపీఏ వామపక్షాల సహకారంతో తీసుకురావడం జరిగిందని ఈ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచ్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగా 12 కోట్ల పని దినాలను రాష్ట్రవ్యాప్తంగా ఆరు కోట్లకు కుదించిందని రెండు పూట్ల ఫోటోలు తీసే విధానం పెట్టి కూలీల పొట్ట కొడుతుందని దీని వెంటనే ఉపసంహరించుకొని పని కావలసిన వారందరికీ పనులు కల్పించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని 150 రోజులు ఒక కుటుంబానికి పని కల్పించాలని రోజు కూలి 700



రూపాయలు ఇవ్వాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. దీని పై సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటం నిర్వహించడం ఉన్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు రత్నకుమారి రమణ వెంకటమ్మ రామ లక్ష్మి పావని లక్ష్మీ కుమారి సైదా కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అవగాహన సమావేశం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కే నరసింహ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అవగాహన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిన 45 రోజుల లోపు ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని స్పష్టం చేశారు. బేస్మెంట్ స్థాయికి లక్ష రూపాయలు ,గోడల నిర్మాణానికి లక్ష రూపాయలు ,స్లాబ్ పూర్తయ్యాక రెండు లక్షలు ,ఇంటి నిర్మాణం పూర్తి అయ్యాక లక్ష రూపాయలు చొప్పున మొత్తం ఐదు లక్షలు నేరుగా లబ్ధిదారుని ఖాతాలో బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయి అని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి కొలత ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్ మున్సిపల్ మేనేజర్ మైసూర్ శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-బోనకల్ మండలంలో రూ.9 కోట్ల 49 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ, మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి సీఎం భట్టి విక్రమార్క**

**-బోనకల్ మండలంలో ఉప ముఖ్యమంత్రి సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని చిన్నబీరవల్లి, గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో రూ.9 కోట్ల 49 లక్షలతో బీటీ రోడ్డు మరమ్మత్తులు, బీటీ రోడ్డు నిర్మాణం కొరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భట్టి విక్రమార్కకు పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినందున రైతులందరికీ ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచిందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా పాలన చేపట్టడం జరుగుతుందని పథకాలను అమలు చేసి సబ్బండ వర్గాల ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయం అన్నారు. మండలంలోని గార్లపాడు గ్రామం నుంచి వయా రామపురం మీదుగా నాగులవంచ గ్రామం వరకు రూ.2 కోట్ల 23



లక్షలతో బీటీ రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. చిన్న బీరవల్లి గ్రామం నుంచి నారాయణపురం గ్రామం వరకు రూ.4 కోట్ల 50 లక్షలతో బిటి రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండల కేంద్రానికి చేరుకొని బోనకల్ ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల గ్రామం వరకు రూ. 2కోట్ల 76 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించి మ్యాప్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి సుధీర్, తహశీల్దార్ ఎం రమాదేవి, ఎంపీడీవో ఆర్ రమాదేవి, బోనకల్ పంచాయితీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, మండల కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మం, పాసంగులపాటి కోటేశ్వరావు, భూక్య భద్రు నాయక్, మర్యకట్ల సంజీవరావు, మరీదు శ్రీనివాసరావు, యార్లగడ్డ కృష్ణయ్య, అంతోటి వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ వధువుని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కోలేటి ప్రసాద్, మేరీ దంపతుల కుమార్తె ప్రమీల వివాహ శుభ కార్యక్రమానికి మాజీ ఏమెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై అస్వీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, మాజీ సర్పంచ్ సూరపురెడ్డి కిరణ్ రెడ్డి, కాకా సీతారాములు, కనగాల సురేష్ బాబు, రాయపూడి మల్లయ్య, కాటినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు సంస్మరణ సభకు హాజరైన తోటకూర



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 29 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ సోంభత్తిని ఏసు సంస్మరణ సభకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై ఏసు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఏసు సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పెద్దకొరుకొండి మాజీ మహిళా సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు తోటకూర ప్రధాన అనుచరులు గ్రామ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు జొన్నలగడ్డ బాలరాజు ఏసు సతీమణి భాగ్యమ్మ ప్రముఖ విద్యావేత్త సోంబత్తిని డాక్టర్ వెంకటేశ్వరరావు (సిల్వ రాజు) సిపిఎం పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి సోంబత్తిని కృష్ణ సోంభత్తిని రాయప్ప గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో వంద రోజుల యాక్షన్ ప్లాన్

**వైరా టౌన్ (సూర్య న్యూస్):-మే 29**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక మున్సిపాలిటీ పరిధిలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 9వ వరకు వంద రోజులు యాక్షన్ ప్లాన్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చింతా వేణు అన్నారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలు పూడికతీయుట,రోడ్లను శుభ్రపరచుట,మొక్కలను నాటేందుకు స్థలాలను గుర్తించి మొక్కలు నాటుట,ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకొనుట,ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయుట, వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొనుట,కార్మికులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయుట, వంటి ఇతరత్రా కార్యక్రమాల నిర్వహించి వందరోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం వంద రోజుల్లో ఏ విభాగం ఎంత మేరకు పని చేసిందో నివేదిక కూడా అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బి నరసింహామూర్తి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి వెంకట్రావు,జూనియర్ అకౌంటెంట్ సుధీర్ బాబు, శానిటరీ జవాన్లు,డ్రైవర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం మహిళా మార్ట్‌ను లాభాల బాటలో నడిపేలా

# మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి....



-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపయోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి

-సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు

ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదం చేసిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను







మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. ధూప్‌స్టిక్, అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ, వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా




మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీపీ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్ లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

– సహాయ వ్యవసాయ ఉప-సంచాలకులు ఎస్. విజయ్ చంద్ర



మధిర, సూర్య మేజర్ న్యూస్ : లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలుచేయాలని,అనుమతి లేని విత్తనాలు, ప్రభుత్వ నిషేధిత రసాయన మందుల అమ్మకాలు జరిపితే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని,నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని గురువారం సూర్య ప్రతినిధి తో జరిగిన ఇంటర్వ్యూలో మండల ఏ డి ఏ ఎస్.విజయ్ చంద్ర అన్నారు.ఎరువులు, విత్తన అధీకృత డీలర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు విక్రయాలు జరపాలని ఆయన సూచించారు. విక్రయించిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించి రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. దుకాణాల ఎదుట ధరల పట్టిక, ఎరువుల నిల్వలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ-పాస్ ద్వారా ఎరువులు విక్రయించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, అధిక ధరలకు అమ్మినా చట్టప్రకారం చర్యలు తప్పవని విజయ్ చంద్ర హెచ్చరించారు. వానాకాలం పంటల సాగుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తాం..

-కామేపల్లి ఎస్ఐబి సాయికుమార్, -వ్యవసాయ అధికారి బి తారా దేవి.

కామేపల్లిసూర్య మేజర్ న్యూస్ నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి తారా దేవి అన్నారు. రైతులు విత్తనాలు కొనే ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విత్తనాలు ఎంపికలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విత్తన వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు నమోదు చేయడం జరుగుతుందని కామేపల్లి ఎస్ఐబి సాయికుమార్‌అన్నారు. డీలర్లు తాము అమ్ముతున్న విత్తన షాపుల్లో స్టాక్ బోర్డులు, లైసెన్సులు తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. స్టాక్,బిల్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, విడిగా విత్తనాలు అమ్మకూడదన్నారు. గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలనే విక్రయించాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.



## నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పిడి యాక్ట్

– విత్తన షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ పోలీస్ శాఖలు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... పెనుబల్లి మండలం లోని వివిధ గ్రామాల్లోని విత్తనాల షాపులలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు గురువారం సంయుక్త తనిఖీలు చేపట్టారు. సత్తుపల్లి సహాయ వ్యవసాయ సమాచాలకులు వి. శ్రీనివాసరెడ్డి, పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజు ఎస్ ఐ కె. వెంకటేష్, సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం షాపుల తనికెల్లో పాల్గొన్నారు. వర్షాకాలంలో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని అవి కూడా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని ఆదేశించారు. రాత్రి వేళ ఎవరైనా గోనె సంచుల్లో ప్రత్తి విత్తనాలు తెచ్చి అమ్మితే తీసుకోవద్దని అలాగే హెచ్.టి. ప్రత్తి బిజీ III సాగు చేయుటకు భారత ప్రభుత్వం అనుమతి లేనందున అట్టి ప్రత్తి సాగు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అటువంటి వారి గురించి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి పోలీసుల సహాయంతో అటువంటి అక్రమార్కుల పై పి.డి. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు అధీకృత డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం





మధిర, సూర్య మేజర్ న్యూస్: మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో కోన కలెక్షన్ అధినేత కోనా యోగేశ్వరరావు (ఈశ్వర్) పుట్టిన రోజు మరియు తెలుగుజాతి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కోన కలెక్షన్ యూట్యూబ్ ఛానల్ వారి ఆర్థిక సహాయంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు, స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సికోనా యోగేశ్వరరావు (ఈశ్వర్) కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలనుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.


## బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ ఖమ్మం జిల్లా, వైరా మండలం, వైరా నందు శ్రీ సాయి శ్రీనివాస సర్వీస్ స్టేషన్ (పెట్రోల్ బంక్)కు పార్టనర్స్ అయివున్నారు. అట్టి పెట్రోల్ బంకు రిజిస్ట్రార్ ఆఫ్ ఫర్మ్స్ ఖమ్మం నందు శ్రీ సాయి శ్రీనివాస సర్వీస్ స్టేషన్ అను పేరుతో రిజిస్టర్ నెంబర్ 63 ఆఫ్ 2011 గా రిజిస్టరు కాబడి యున్నది. మరియు హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ నందు ఐ.డి నెం. 41008412 దాఖలాగా సదరు పెట్రోల్ బంకుకు భాగస్వాములుగా ఉన్నారు. ఇట్టి పార్టనర్ షిప్ ఫర్మ్ ను డిసోల్యూషన్ డీడ్ ద్వారా 01-05-2025న రద్దు పర్చుకోవడమైనది.

ఇట్లు.

కట్ల శ్రీకాంత్ LLB.

అడ్వకేట్ అండ్ నోటరీ.

HNO R7-43వైరా v& M) ఖమ్మం జిల్లా టీజీ,

సెల్ నెంబర్: 98661 52336,

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి..






**ఖమ్మం, సూర్య బ్యూరో మే-29:**
ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు.సమీక్ష లో లిడిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పార దర్శకంగా జరగాలని అన్నారు.మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభు త్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీ ఉండాలని, అవసరమైన మందుల స్టాక్ పంపుతున్నామని, ప్రతి నెలా ఆరోగ్య శ్రీ, డ్రగ్స్ చెల్లింపులు పూర్తి చేస్తున్నామని అన్నారు.సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో వానాకాలం పంట సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందు బాటులో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పనులు 200 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సమీక్ష లో లివ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎరువుల, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని అన్నారు. స్టాక్ వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు. సమీక్ష లో లిరెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హై కోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్దిదారులను పూర్తి పారదర్శక ంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండి ంగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసం మైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. లిఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదా రులకు ఉన్న సందేహాలను మంజూరు పత్రాల పంపిణీ సమయంలో నివృత్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం, 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు. సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని, రాబోయే వానాకాలం పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. ఎక్కడా కల్తీ విత్తనాల విక్రయం జరగకుండా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం తెలిసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.





ఎరువుల లభ్యతపై రెగ్యులర్ గా సమీక్ష చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా చూస్తామని అన్నారు. నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. భూ సమస్యలపై నేలకొండపల్లి మండలంలో ప్రజల నుంచి 3224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1791 సాధా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, ఫీల్డ్ సర్వే చేసి డాక్యుమెంట్ ఉన్న అర్హులకు సమస్య పరిష్కరించి పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు. మిగిలిన 1433 పైగా దరఖాస్తుల్లో ఎక్కువ శాతం సర్వే నెంబర్ విస్తీర్ణం, సర్వే నెంబర్ పాస్ బుక్ లో ఎక్కలేదని దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 299 దరఖాస్తులు ఆమోదించామని, ప్రతి తిరస్కరించిన దరఖాస్తుకు కారణం స్పష్టంగా తెలియ జేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన 800 పైగా ఇండ్లలో 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు. 200 పైగా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని అన్నారు. రాబోయే వానాకాలం లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై పటిష్టమైన విజిలెన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కోర్టు స్టే తొలగిన వెంటనే సుజాత నగర్ పైలెట్ మండలంలో సాధా బైనామా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి తక్కువ ధరకు పేదలకు అందించాలని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో ధాన్యం కోత విధిస్తున్నారని , దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని అన్నారు. లివైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని, యాసంగి సీజన్ లో కొంత ఇబ్బంది జరిగిందని, వచ్చే సీజన్ లో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గృహలక్ష్మి క్రింద బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించి డబ్బులు రాకుండా నిలుపుదల అయిన వాటికి ఇల్లు పూర్తి చేసే విధంగా డబ్బులు మంజూరు చేయాలని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతంలో వైద్యుల కొరత ఉన్నదని, 100 పడకల ఆసుపత్రికి అనుగుణంగా వైద్యులను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలుగు ప్రజల ఆరాధ్యుడు స్వర్గీయ ఎన్టీఆర్..

## -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, పేద ప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడు అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరికో రాజకీయ బిక్ష పెట్టిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఆవిష్కరణ చేయడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణలు తాను ఎన్నో నిర్వహించానని అన్నారు. నేడు ఏ పార్టీలో ఉన్న నాయకులైన తెలుగుదేశం పార్టీలో నుండి వచ్చిన వారేనని టిడిపి నుంచి వచ్చిన ఏ నాయకుడికైనా నిబద్ధత క్రమశిక్షణ ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే నాడు నందమూరి తారక రామారావు పెట్టిన రాజకీయ భిక్షతోనే నేడు ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. పేదవారి అభివృద్ధి కోసం నిత్యం కృషి చేసిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని నాడు పెదవేగి నుండి తీసుకొచ్చిన పామాయిల్ మొక్కలను ఈ ప్రాంత ంలో నాటి పామాయిల్ తోటలు విస్తరించేలా చేసిన ఘనత ఆయనదే అన్నారు. నేడు పామాయిల్ రైతులు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారంటే దానికి ముఖ్య కారణం ఎన్టీఆర్ అని అన్నారు. ఈ దిశలోనే పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అవకాశం ఉన్నంతవరకు ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే భాగ్యం తనకు కలిగిందని మారుమూల పల్లె గ్రామాల సైతం రహదారుల ఏర్పాటు చేసి గతంలో మోటార్ సైకిల్ వెళ్లలేని రహదారులలో నేడు బెంజ్ కార్లు తిరుగుతున్నాయని గుర్తు చేశారు. మారుమూల కొండరెడ్ల గ్రామం అయినటువంటి పూసుకుంట, కట్కూరు, కు కొండరేడ్ల శ్రేయస్సు కోసం రహదారుల ఏర్పాటు చేసి వారి జీవన విధానం అన్ని విధాల అభివృద్ధి చెందేలా ప్రత్యేక ఏర్పాట్లు



చేశానని అన్నారు. కొండరెడ్లు వ్యవసాయ రంగంలో రాణించే విధంగా బోర్ల ఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యం కల్పించామని రాబోవు రోజులలో సీతారామ ప్రాజెక్టు ద్వారా అశ్వారావుపేట, దమ్మపేట మండలాలు సస్యశ్యామలంగా మారనున్నాయని అంతేకాకుండా పెదబాబు ప్రాజెక్టు ద్వారా ఆంధ్ర రైతులకు అధిక శాతం నీరు అందుతుందని దీనివల్ల ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నిధులు ఇవ్వటం కోసం ఒప్పించామని అన్నారు.

త్వరలోనే పెద్దవాకు ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో ఉన్న రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని అన్నారు. తనను స్థాయిలో నిలబెట్టిన పార్టీ కార్యకర్తలు, నాయకుల త్యాగాన్ని మర్చిపోను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు కట్టర్ స్వామి దొర, పామాయిల్ సంఘం రాష్ట్ర నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మండల అధ్యక్షుడు ఎండి వలిపాషా, సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, కోఆపరేటివ్ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, ఏం సీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కోపరేటివ్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకుడు అంకత ఉమామహేశ్వరరావు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర గొర్ల రాదయ్య, ఎల్లిన మురళి, రావు గంగాధర్ రావు, ఎర్రా వసంతరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు జేమ్స్, తదితరులు పాల్గొన్నారు..

# పెద్దమ్మగుడిలో హుండీ ఆదాయం లెక్కింపు

## -80 రోజులకు రూ.23.42 లక్షల ఆదాయం





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో భక్తులు వేసిన మొక్కులు, కానుకలు గల హుండీలను గురువారం విప్పి లెక్కించగా మార్చ్ 10 తేదీ నుండి మే 28 వరకు 80 రోజులకు గాను మొత్తం రూ .23,42,780 లు, విదేశి నోట్లు-2, విదేశి నాణేములు-16 వచ్చినవి. అదేవిధముగా హుండీలలోని మిశ్రమ బంగారము, వెండిని మూటకట్టి తిరిగి హుండీలో వేశారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి, పర్యవేక్షణాధి కారిగా జి.సుదర్శన్, కార్యనిర్వహణాధికారి నీలాంకంతేశ్వరస్వామి దేవస్థానం



(మణుగూరు), దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వం రావు, సందుపట్ల రమ్య, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, అడుసు మిల్లి సాయిబాబా, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్ పర్యవేక్ష ణలో నిర్వహించారు. ఈ లెక్కింపులో కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్ అండ్ స్టాఫ్, రూరల్ పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీసు సిబ్బంది, వివిధ సేవా సంస్థల వారు మొత్తం 75 మంది,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

**-పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

# ఉపాధి సమస్యలపై రేపు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**– ఉపాధి సమస్యలపై ఉపాధి పనిని కాపాడుకోవాలని మే 30న**
**-ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.**



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మే 30న కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొన్నెకంటి సంగయ్య సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు ఈరోజు ఉదయం ధర్నా కార్యక్రమం విజయవంతం కావాలని తల్లంపాడు తెల్దరుపల్లి పొన్నెకల్లు మద్దలపల్లి ఏదులాపురం ముత్తగూడెం పోలేపల్లి గుర్రాల పాడు గ్రామాలలో పర్యటించి ఎంవి పాలెం పోలేపల్లి ఉపాధి పని ప్రదేశాలకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సంఘం మండల ఉపాధ్యక్షులు కొట్టే రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి పనిని పూర్తిగా తీసివేయాలని ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తోందని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి బడా పెట్టుబడిదారులైన అంబానీ ఆదానీలకు దోచిపెడుతూ ఉపాధి పనిని నీరుగారుతోందని బడ్జెట్లో ఉపాధి పనికి అధిక నిధులు కేటాయించాలని ఉపాధి పనిని పూర్తిగా తీసివే.

# సిపిఐలో యువ రక్తానికి బాధ్యతలు

**– 28,29,30 డివిజన్లో నూతనంగా కమిటీల ఏకగ్రీవ ఎన్నిక**
**– వరంగల్ క్రాస్ రోడ్లో నయా జోష్కు నాంది పలికిన నాయకత్వం**



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్డు సిపిఐలో నయా జోష్ కు నాయకత్వం నాంది పలికింది. తాజాగా బుధవారం నిర్వహించిన శాఖ సమావేశం సాక్షిగా కొత్త ఒరవడికను తీసుకొచ్చింది. ఇంతకాలం శాఖగా ప్రజల పక్షాన అండగా నిలుస్తూ ఇప్పుడు 28, 29 ,30వ డివిజన్లుగా ఏర్పాటయింది. ఇందులో భాగంగా నియామకమైన సిపిఐ ,ఏవైఎఫ్ ,మహిళా సమైక్య నూతన కమిటీలు వేసి యువ రక్తానికి బాధ్యతలు అప్పగించారు. సిపిఐ నుంచి 28వ డివిజన్ కార్యదర్శిగా లగిశెట్టి రమేష్ , సహాయ కార్యదర్శులుగా షాబాదు పెద్ద సైదిరెడ్డి, నార పొంగు యాకు బ్, రంగారావు 29వ డివిజన్ కార్యదర్శిగా వెంపటి రాము, సహాయ కార్యదర్శులుగా అక్కినపల్లి కరుణాచారి, బుద్ధి నాగేశ్వరరావు, బుద్ధి రాధాకృష్ణ, కోటా శ్రీనివాస్ రెడ్డి, 30వ డివిజన్ కార్యదర్శిగా బియ్యాల రాజు, సహాయ కార్యదర్శులుగా పానమాకుల కృపాకర్, సారగుండ్ల రమేష్, సురబ్ సాయి, బానోతు బిక్షంతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు, అలాగే ఏఐవైఎఫ్ 28వ డివిజన్ అధ్యక్షుడిగా రెబ్బగొండ్ల గోపి, కార్యదర్శిగా అక్కినపల్లి దేవయ్య, 29 అధ్యక్షుడిగా రామిశెట్టి సంజయ్, కారదర్శిగా మిరియాల నరున్ తేజ్, 30 వ అధ్యక్షుడిగా దైద జేమ్స్, కార్యదర్శిగా బంక అశోక్తో పాటు సహాయ కార్యదర్శులు, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతానికి 28, 29, 30వ డివిజన్లకు మహిళా సమైక్య కమిటీని సభ్యులను మాత్రమే ఎన్నుకున్నారు. ఇందులో సిపిఐ పార్టీ డివిజన్ లైన 28 , 30 కు వెంపటి సురేందర్, 29వ డివిజన్కు దండి రంగారావును ఇన్చార్జిగా ఏర్పాటు చేశారు.

# ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు

## సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కిషన్ నాయక్

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)** టేకులపల్లి మండలంలో బెల్ట్ షాపులను నిర్మూలించక పోతే ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మండల మహిళలు అధికార యంత్రాంగాన్ని హెచ్చరిస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ అధికారులలో చలనం లేదని సేవాలాల్ సేన నాయకులు ఆరోపిస్తున్నారు. సిండికేటుగాళ్ల చేసే నిలువు దోపిడీతో మద్యం ప్రియులు అతలాకుతులమవుతున్నారు. ఎక్సేంజ్ అధికారులకు ముందు చూస్తేనోయి ఎనక చూస్తే గొయ్యి అనే పరిస్థితి ఏర్పడింది. ఒక కుటుంబ పెద్ద సరిగ్గా లేకపోతే ఆ కుటుంబమే చిన్న భిన్నం అవుతుంది వ్యవస్థ సరిగ్గా లేకపోతే సమాజాన్ని కుదిపేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో ఇప్పుడు ఇదే తంతు నడుస్తుంది టేకులపల్లి మండలానికి నాలుగు వైన్స్ షాపులు కట్టబెట్టిన ప్రభుత్వం ఆ శాఖకు చెందిన అధికారులు కాసులకు కక్కుర్తి పడడంతో వైన్ షాపుల యజమానులు సిండికేటుగా ఏర్పడి మద్యాన్ని విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు తరలిస్తూ ఒక్క కోటర్ పై ఎమ్మార్పీ ధర కంటే అదనంగా 25 రూపాయలు దండుకుంటూ మద్యం ప్రియుల జేబులను చిల్లు పెడుతున్నారు. సిండికేటుగాళ్లు మద్యాన్ని కల్తీ చేస్తూ అధిక ఆదాయాన్ని అర్జిస్తూ సిండికేటు గాళ్ళు కోట్లకు పడగావిప్పారు. మండలంలో వేలకొద్దీ బెల్ట్ షాపులు వెలిశాయని ఎక్సైజ్ శాఖ అధికారుల కంటికి కనిపించడం లేదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సిండికేటు గాళ్లు ఇచ్చే నెలవారి కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారనే ఆరోపణలు మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తుంది. ఎక్సైజ్ శాఖ అధికారులు తీరు మారకపోతే జరగబోయే పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని మండల మహిళలు అధికార యంత్రాంగాన్ని హెచ్చరిస్తున్నారు.

### దున్నపోతు మీద వర్షం కురిసినట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు



టేకులపల్లి మండల సేవాలాల్ సేన అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశామని అయినా ఇప్పటివరకు పట్టించుకున్న దాఖలు లేవని ఫిర్యాదు చేసిన మరుక్షణమే సిండికేట్ గాళ్ళకు సమాచారాన్ని అందిస్తున్నారని. ప్రజలు కొట్టే ట్యాక్సీలతో జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు సర్వెంట్ గా పని చేయాలని కానీ సిండికేటు గాళ్ళకు తొత్తులుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎక్సైజ్ కార్యాలయాన్ని ఇదివరకే ముట్టడించామని సిండికేట్ వ్యవస్థను బెల్ట్ షాపులను నిర్మూలించకపోతే జరగబోయే పరిణామాలకు బాధ్యులం మేము కాదని అన్నారు.

### గుడుంబా నిషేధం అయితే బెల్ట్ షాపులకి పర్మిషన్ ఉందా..!

మండల మహిళలు మాట్లాడుతూ మండలంలో ఏ మూలాన గుడుంబా ఉన్న పట్టుకునే అధికారులు కళ్ళ ముందే ఎటు చూసినా కనిపించే బెల్ట్ షాపులు కనిపించడం లేదా లేక బెల్ట్ షాపులకి ఏమైనా పర్మిషన్లు ఉన్నాయా లేక సిండికేటు గాళ్లు బెల్ట్ షాపుల వాళ్లు ఇచ్చే కమిషన్ల కి కక్కుర్తి పడుతున్నారా.. అని మండల మహిళలు ఆరోపిస్తున్నారు. కళ్ళు లేని ప్రబోధినిలా నటిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులకు మహిళలు హెచ్చరిస్తున్నారు. మండలంలో బెల్ట్ షాపులను నిర్మూలించకపోతే మహిళల శక్తి ఏందో రుచి చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు తీసుకునే జీతానికి ఒక్క రోజైనా నీతి నిజాయితీగా పనిచేయాలని కోరుతున్నారు.

# జనరల్ మేనేజర్ తిరుకోటి సూర్యనారాయణకు ఘన సన్మానం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం జిఎం కార్యాలయంలో ఈనెల 31వ తేదీ పదవి విరమణ పొందుతున్న జిఎం (సివిల్) తిరుకోటి సూర్యనారాయణను కొత్తగూడెం ఏరియా , జిఎం కార్యాలయంలోని అధికారులు పుష్పగుచ్ఛంతో, శాలువా లతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు మాట్లాడుతూ తిరుకోటి సూర్యనారాయణ కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడారు. ఆయన సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, చేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పనిచేసి, అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎస్.ఓ.టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం సిహెచ్.రామకృష్ణ, ఎజిఎం కే హన సుమలత, డిజిఎం ఎన్. యోహాన్, ఏజెంట్ పద్మావతి ఖని బి రవీందర్, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఏరియా స్టోర్ ఇంచార్జ్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి.మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ ఎం. పరశురాములు ఐటీ మేనేజర్ శేషశ్రీ, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్. పి ఎస్.కే. కరిముల్లా, సీనియర్ పిఓ జి. సంఘమిత్ర, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌర్య, అధికారులు వివి మధుకర్, బి. శంకర్ ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణి సంస్థ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య గురువారం రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ కొరకు కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయమునకు విచ్చేశారు. సెంట్రల్ ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జిఎం (ఓసిపి'ఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు, రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ సభ్యులు కొత్తగూడెం ఏరియా ఎస్టి ఉద్యోగులకు పదోన్నతుల కు సంబంధించిన రోస్టర్ పాయింట్ రిజిస్టర్ లను తనిఖీ చేసి రోస్టర్ రూల్ ప్రకారం పదోన్నతులు జరుగుతున్నాయో లేదో అని సంబంధిత అధికారులతో సమీక్షించి రోస్టర్ రిజిస్టర్ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు వారికి కావలసిన అన్నీ వివరాలను అందించారు. ఈ కార్యక్రమములో ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్, జిఎం (ఇల్లందు) వి.కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జిఎం (ఓసిపి'ఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతుల, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సంఘమిత్ర, ఏరియా లైజన్ అఫీసర్ బి. రామదాసు, ఏరియా ప్రెసిడెంట్ అజ్మీర శ్రీనివాస్, ఏరియా సెక్రెటరీ వి.హీరాలాల్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ డి. కిశోర్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పెంచి వినియోగదారులను నిలుపుకోవాలి

**నూతన గనులను సాధించుకోవడానికి కృషి చేయాలి**

**పని సంస్కృతిలో మార్పునకు కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలి**

**కోలిండియా, సింగరేణి పై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష**

**పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గుశాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరఫున సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు,గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు, బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గుశాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్‌దత్ మాట్లాడుతూ బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పిఅండ్‌పి,పా), ఈడీ ఎస్డీఎం.సుభాని పాల్గొన్నారు.

# పీవీకే 5గనిలో అండర్ గ్రౌండ్‌ను సందర్శించిన ఐఎన్‌టీయూసి నాయకులు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5గనిలో కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి ఐఎన్ టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్ టీయూసి నాయకులు అండర్ గ్రౌండ్ లోని కంటిన్యూ మైనర్ డిస్ట్రిక్ట్‌ను గురువారం సందర్శించారు. ఈక్రమంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ సమస్యలు, బోల్ట్ టింగ్ సమస్యలు,మ్యాన్ రైడింగ్, ఈ, ఎం సమస్యలను కార్మికులు వారి దృష్టికి తీసుకురావడం జరిగినది. ఈ సమస్యలను ఐఎన్ టీయూసి నాయకులు గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఏజెంట్ దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వారు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలక. రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సంబమూర్తి, జి. నవీన్, కొమ్ము సాంబయ్య, గన్ శ్యాం, పోశం శ్రీనివాస్, సీతారాం, చిరంజీవి, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఇల్లు కాలిపోయింది.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని చలమప్పుగూడెం కాలనీకి చెందిన దార బోయిన రాములమ్మ ఇల్లు గత సంవత్సరం ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోగా అప్పటి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయిస్తామని భరోసా కల్పించారని రాములమ్మ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు సమయంలో కూడా తప్పకుండా ఇల్లు వస్తుందని పేరు లిస్టులో ఉందని నమ్మవలకి నేడు ఇల్లు మంజూరు చేయడంలో అధికారులు నాయకులు మొఖం చాటేసారని రాములమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని భరోసా కల్పించిన నాయకులే మాట తప్పి వ్యవహరించడం బాధాకర మన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను, పార్టీ నాయకులను వేడుకుంటున్నారు.



## ప్రభుత్వ పథకాల అమలు పై అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట ...





సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో ప్యాడీ, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస్ మరియు భూ భారతి పై అధికారులతో జరిగిన సమీక్షా సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ,తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి తో పాటుగా సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు మరియు ఉమ్మడి జిల్లా ల కలెక్టర్ లు మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్యాడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతు సోదరులు నుండి కొనుగోలు చేసిన ధాన్యం గురించి మరియు మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్ ల సమస్యలు గురించి ఈ సమావేశం లో చర్చించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో తడిచిన ధాన్యం ను పూర్తి గా ఆరబెట్టి నా ధాన్యం ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు తెలియజేసారు.వర్షా కాల పంట సమీపిస్తున్న సందర్భంగా అధికారులు రైతులకు విత్తనాలు మరియు ఇతర సహాయం కొరకు జాగ్రత్త గా ఉండాలి అని రాష్ట్ర మంత్రులు తెలియజేసారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రక్రియ గురించి ఈ సమావేశం లో చర్చించారు. అనంతరం రాజీవ్ యువ వికాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, వారి ఎంపిక గురించి ఈ సమావేశం లో చర్చించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 2 వ తారీకు నుండి ప్రవేశపెట్టనున్న భూ భారతి గురించి అధికారులతో చర్చించటం జరిగింది.

## పార్టీ జెండా దిమ్మెను కూల్చివేస్తే సహించేది లేదు

**-అధికారుల తీరు మారకపోతే ఆందోళన చేస్తాం**

**-జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ బీఆర్ఎస్ జెండా దిమ్మెను కూల్చి వేయాలని చూస్తే సహించేది లేదని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య లు హెచ్చరించారు.మండలం లోని కొత్తకొత్తూరు లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ...జూన్ 2 న కొత్తకొత్తూరు లో నూతనంగా నిర్మించిన జెండా ను ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తుంటే... ఆ దిమ్మెను కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. రహదారి వెంట ఉన్న అన్ని పార్టీల దిమ్మెల ఉన్నట్లు తెలిపారు.కానీ అధికార పార్టీ నాయకుల ఒత్తిడి తో దిమ్మె ను కూల్చివేయాలని చూస్తే సహించేది లేదని అన్నారు.అధికారులు అధికార పార్టీ కి తొత్తుగా మారారని ఆరోపించారు.నిబంధనలు ప్రకారం అన్ని గద్దె లను తొలిగిస్తే తాము కూడ తొలగిస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ నాయకుల కుటుంబాలకు పంపిణీ చేసుకుంటున్నారని అన్నారు.అన్ని పార్టీలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గున్నం బ్రహ్మయ్య సొసైటీ చైర్మన్లు కోటి సైదారెడ్డి,నాగుబండి శ్రీనివాసరావు,తన్నీరు కృష్ణమూర్తి,నెల్లూరి లీల ప్రసాద్,నాయకులు కమధన ప్రవీణ్,మస్తాన్ రెడ్డి,ఏతాకుల భాస్కర్, బట్టుపోతుల ప్రకాశం,ప్రశాంతు,మరికంటి రేణుబాబు,సాగి రామారావు,మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై సబ్సిడీ విత్తనాలు రేటు భారం.. తగ్గించాలి..

**-నకిలీ విత్తనాలపై నిఘా పెంచాలి..**

**-రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి - రైతు సంఘం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే2) రైతు పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతుంటే ప్రభుత్వం మాత్రం సబ్సీడీ ద్వారా రైతులకు అందించే విత్తనాల ధరలను వందశాతం పెంచి రైతులపై భారం మోపుతుందని తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు లు విమర్శించారు. గురువారం కారేపల్లిలో జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు సబ్సీడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలు గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు అయ్యాయన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలంటూనే భూమిని సారవంతం చేసే సేంద్రియ ఎరువుగా వాడే పచ్చిరొట్ట విత్తనాల ధరలను పెంచటం విచారకరమన్నారు. పంటల దిగుబడి ఆధారపడే విత్తనాల ఎంపిక విషయంలో రైతులు కంపెనీలు అయోమయంలోకి నెడుతున్నాయన్నారు. సందట్లో నకలీ విత్తనాలు మార్కెట్‌లోకి ప్రవేశించి రైతులను నిలువున ముంచే



పరిస్థితి ఉందన్నారు. విత్తనాలపై ప్రభుత్వం నిఘా పెంచి నకిలీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభ౯మైందని రైతులకు ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడల న్నారు. పంటల పెట్టుబడికి రైతులు అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలన్నారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలనే లేదంటే రైతులను సమీకరించి పోరాటాలకు సిద్దం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లభినేని మురళి, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, షేక్ సైదులు, బోజడ్ల గోవిందరావు, పాపినేని నాగేశ్వరరావు, పండగ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## యువత బంగారు భవిష్యత్తు కొరకు

**-నేడే యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం.**

**-ముఖ్య అతిథి మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి,ప్రారంభ ఉపన్యాసం,**

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దుర అలవాట్లకు వ్యతిరేకంగా యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలనే ధ్యేయం తో నేడు ప్రారంభం కానున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు యువత పెద్ద ఎత్తున తరలి రావాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతున్న యువ చైతన్య సైకిల్ యాత్ర ను ఎరుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. దుర అలవాట్లు వలన యువత ఎలా చెడిపోతుందో కుటుంబాలు ఎలా విచ్ఛిన్నమవుతున్నాయో అవగాహన కల్పించడానికి తొలుత సైకిల్ యాత్ర ప్రారంభోత్సవ ఉపన్యాసం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి, ఎర్రుపాలెం తాసిల్దార్ మన్నే ఉషా శారద, మధిర సీఐ డి మధు, మండల వైద్యాధికారి ప్రశాంత్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె రామ్మూర్తి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోజడ్ల పుల్లారావు, మండల విద్యాశాఖ అధికారి బి



మురళీమోహన్రావు స్థానిక ఎస్సై ఆర్ రమేష్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సైకిల్ యాత్ర జమలాపురం నుండి ప్రారంభమై బంజర, కంద్రిక, తెల్ల పాలెం, ఎర్రుపాలెం, మీనవోలు గ్రామాల నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతుందని తెలిపారు. సైకిల్ యాత్ర ప్రారంభం సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికి ఆశీర్వదించాలని కోరారు.

---

## యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలి

**-నిరుద్యోగంతోనే చెడు వ్యసనాల వ్యాప్తి - డీవైఎఫ్ఐ నేత చింతల రమేష్, -కారేపల్లిలో డీవైఎఫ్ఐలో చేరిన యువకులు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 28) మండల యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగి ంచినప్పుడే దేశా సమగ్రాభివృద్ధి సాధ్యమని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అన్నారు. గురువారం కారేపల్లిలో డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తలసమావేశం జరిగింది. ఈసమావేశంలో చింతల రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగం దేశాన్ని పీడిస్తుందని, పాలకుల విధానాలతోనే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. యువకులకు ఉద్యోగ, ఉపాధీ అవకాశాలు కల్పించకపోవటంతో వారు చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను ఆగం చేసుకుంటున్నారన్నారు. ఒక యువకుడు ఆగమైతే దానిప్రభావం ఆ కుటుంబంమీదనే కాకుండా సమాజం మీద పడుతుందన్నారు. నేడు యువత డ్రగ్స్, మద్యం, అన్‌లైన్ బెట్టింగ్, నీలిచిత్రాల కు బానిసలుగా మారుతున్నారన్నారు. డీవైఎఫ్ఐరక్తదానం, శ్రమదానం, బాధితులకు అండగా పోరాటాలు, యువత ను చైతన్యం చేసి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం చేయటంలో ముందుందన్నారు. యువత పెడత్రోవపట్టటం దేశానికి ప్రమాదరకమని గుర్తించిన డీవైఎఫ్ఐ యువతను చైతన్యం చేసి యటానికి ఈనెల 30 తేది నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చెడు వ్యవసనాలు వద్దు%-%ఉద్యమాలే ముద్దు



అనే నినాదంతో సైకిల్ యాత్రను నిర్వహిస్తుందన్నారు. ఈ సైకిల్ యాత్ర కారేపల్లికి జూన్ 2న రానుందని తెలిపారు. సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. డివైఎఫ్ఐలో చేరిన యువకులు డీవైఎఫ్ఐ చేస్తున్న సేవ దేశభక్తియుత కార్యక్రమాలకు ఆకర్షితులైన సింగరేణి మండలానికి చెందిన 20 మంది యువకులు ఆదేర్ల వినయ్, గడ్డం దిలీఫ్, భరత్, నరేష్ ఆధ్వర్యంలో గురువారం డీవైఎఫ్ఐలో చేరారు. వారికి డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ కండువాలు కప్పి అహ్వానించారు. యువతకు వెన్నంటే ఉండి వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 30 మే 2025

# బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

**-ఖమ్మం నగర నమోదు ప్రచార జాతాను ప్రారంభించిన**

**టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ**




**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
టిఎస్ యుటిఎఫ్ నగర కమిటీ చేపట్టిన ఎన్రోల్మెంట్ ప్రచార జాతాను స్థానిక జడ్పీ సెంటర్ వద్ద టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల. సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి నాడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ, పిల్లలం దరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, నాణ్యమైన, విలువలతో కూడిన, సమాన మైన విద్య ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తారని, ప్రైవేటు పాఠశాలల కోసం మీరు వెచ్చిస్తున్న డబ్బులను ఆదా చేసుకోండి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజలందరూ చెల్లిస్తున్న పన్నుల ఆదాయాలతోనే నడుస్తున్నాయని అవి ప్రజలందరి ఉమ్మడి ఆస్తులని ఆ ఆస్తులను కాపాడుకోవాలంటే పిల్లలను అందులో చేర్చే బాధ్యత కూడా ప్రజలదేనని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా కల్పించిందని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను చేర్చి సౌకర్యాలను వినియోగించుకోవాలని, మన బడులను మనమే కాపాడుకోవాలని తెలియజేశారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఒత్తిడి లేని విద్యను అందిస్తారని తల్లిదండ్రులందరూ విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యుటిఎఫ్ ప్రచార జాతా కార్యక్రమం తీసుకుందని ఉపాధ్యాయులం కష్టపడి క్రమశిక్షణగా పని చేస్తామని, ఎక్కువ సమయాన్ని విద్యార్థులకు కేటాయించి నాణ్యమైన విద్య అందిస్తామని, విద్యార్థుల చదువులకు గ్యారెంటీగా ఉంటామని తల్లిదండ్రులకు హామీ ఇస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగిఉండాలని కోరారు. ప్రభుత్వం నర్సరీ ,కేజీ క్లాసులు ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం, విశ్వాసం కలిగే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న మాట్లాడుతూ నగరంలో రమణగుట్ట, పార్సి బంధం, వికలాంగుల కాలనీ , 3 టౌన్ ఏరియా, టేకులపల్లి ఖానాపురంలలో ప్రచార జాత నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉద్దండ్ షరీఫ్, శ్రీనివాస్, శ్యామ్ కుమార్ ,రోజా, నరసింహారావు, సాంబమూర్తి ,రాంబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల పట్ల గురుకుల సెక్రెటరీ వైఖరీ దుర్మార్గం

**-అనుచిత వ్యాఖ్యలు చేసిన గురుకుల సెక్రెటరీని పదవినుండి తొలగించాలి**

**-పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్**

**-గురుకుల సెక్రెటరీ దిష్టిబొమ్మ దగ్ధంచేసిన పిడిఎస్ యు**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
పేద, దళిత విద్యార్థులపై వివక్ష చూపుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణీ ని వెంటనే గురుకుల సెక్రెటరీ పదవినుండి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర సెక్రెటరీ అలుగు వర్షిణి గురుకుల విద్యార్థులుపై అనుచిత వాక్యాలను నిరసిస్తూ పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అలుగు వర్షిణి దిష్టి బొమ్మను గురువారం మున్సిపాలిటీ సెంటర్ నందు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ పేదవిద్యార్థులను బాత్రూంలు క్లీన్ చేసుకోవాలని, వంట చేసుకోవాలని, ఊడ్చుకొని తూడ్చుకోవాలని ఒక ఐఏఎస్ అధికారి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వ్యాఖ్యలను పిడిఎస్యు కమిటీ తీవ్రంగా ఖండించింది. ఎవరైనా పిల్లల పక్షాన తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారి పిల్లలకు షోకాజ్ నోటీస్లు ఇస్తారా.,? 40 సంవత్సరాల సోషల్ వెల్ఫేర్ గురుకుల చరిత్రలో ఇంతటి మానవత్వం లేని సెక్రెటరీని ఎక్కడ కూడా చూడలేదని దుయ్యబట్టారు. దళిత విద్యార్థులకు గతంలో కంటే మెరుగైన విద్యను అందించాలని ఐఏఎస్ అధికారిగా గురుకుల సెక్రెటరీని నియమిస్తే ఇంత వివక్షత చూపుతారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కస్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, దళిత విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే మయనీయులైన మేధావులు ఆలోచనచేసి గురుకులాలను ఏర్పాటుచేశారని కొనియాడారు. గురుకులాల్లో ప్రైవేట్, కార్పోరేట్ కు ధీటుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గురుకులాలను బ్రష్టుపట్టించే విధంగా వివాస్పద నిర్ణయాలు తీసుకోవడం, వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయన్నారు. అందులో విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్ర వ్యాప్తంగా 12 గురుకుల ఇంటర్ కళాశాలలను తొలగించి సుమారు వెయ్యిమంది విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. గురుకులాల్లో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న ల్యాబ్ అటెండర్స్ కు ఏప్రిల్, మే నెలల జీతాలు ఇవ్వలేదు, ఎలక్ట్రీషన్లకు జీతాలు ఇవ్వకుండానే నిర్లక్ష్యంగా తొలగించారు. తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న ఏసిటీలకు ఏప్రిల్ జీతాలు ఇవ్వకుండా తొలగించారు. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపింగ్, శానిటేషన్ వర్కర్ల్సు బిల్లులు ఇవ్వకుండానే తొలగించారు. తాత్కాలిక, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెల జీతాలు ఇవ్వలేదు. గత నాలుగు నెలలుగా కాంట్రాక్టర్లకు(స్వీపింగ్, చికెన్, మటన్, కూరగాయలు, పండ్లు, క్యాటరింగ్, కిరాణం) బిల్లులు ఇవ్వలేదు. గురుకుల విద్యార్థినులకు గత 3 నెలలుగా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా మహిళల పాఠశాలలు, ఎక్కడా లేని విధంగా కళాశాలలో పురుష సిబ్బంది ఉండొద్దని ఆదర్స్ జారీచేయడం కూడా వివాదస్పద నిర్ణయాలే అని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బిక్కనూరు పాఠశాలలో ఎలక్ట్రీషన్ ను తొలగించడం వలన కరెంట్ పని తెలియని అటెండర్ విద్యుత్షాక్ కు గురై మరణించడం జరిగిందన్నారు. దీనికి గురుకుల సెక్రెటరీ బాధ్యత వహించాలన్నారు. గురుకుల సెక్రెటరీ తీసుకున్న వివాదస్పద నిర్ణయాలే వీటన్నిటికి కారణమని గురుకుల పేరెంట్స్ కమిటీలు, గురుకుల యూనియన్లు కూడా ఆరోపిస్తున్నాయని వివరించారు. వెంటనే గురుకుల సెక్రెటరీ ని తొలగించి గతంలో మాదిరిగానే గురుకుల విద్యాలయాలను కొనసాగించాలని, తొలగించిన నిరుద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు యశ్వంత్, సందీప్, ప్రాణవ్, ప్రసాద్, పేరాల వెంకటేష్, జీవన్, మాజీ రాష్ట్ర నాయకులు మురళి, జిల్లా నాయకులు తిమ్మిడి రఘు, నసీర్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన -ఎస్సై రమేష్ కుమార్.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
మండలంలో ఉన్న విత్తన దుకాణాలను ఎర్రుపాలెం ఎస్సై,రమేష్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బి. శివ సాయి తో కలిసి దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. విత్తనాల స్టాకును రసీదు పుస్తకమును పరిశీలించి షాప్ యజమాని లైసెన్స్ ను చూశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు షాప్ యజమాని బాధ్యతగా ఉండాలని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు తక్కువ ధరకి విత్తనాలు వస్తాయని చెప్పి రైతులను మోసం చేస్తే అలాంటి వ్యక్తులు గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని . వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని 1966 చట్టానికి లోబడి విక్రయాలు జరపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి బి.శివ సాయి. మాట్లాడుతూ ప్రతి రైతు నిర్దేశించిన షాపులు వద్ద మాత్రమే విత్తనాలు విక్రయించి బిల్లును భద్రపరుచుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఏఈవోలు పాల్గొన్నారు.

# రేగూరి హనుమంతరావు జన్మదిన సందర్భంగా

**-ఆర్యవైశ్య మహిళ లకు కుట్టు మిషన్ పంపిణీ చేసిన**

**-జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు,ఎస్ఐ సంతోష్**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పేద ఆర్యవైశ్య మహిళలకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్వైజర్ బోర్డ్ చైర్మన్ వివిన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ శ్రేయోభిలాషి వాసవి ప్రదాత రేగూరి హనుమంతరావు జన్మదిన సందర్భంగా వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు అధ్యక్షతన కుట్టు మిషన్లో పంపిణీ చేసిన ఆర్యవైశ్య జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రేగూరి జన్మదినం సందర్భంగా పేద ఆర్యవైశ్య మహిళలకు కందిబండ స్వర్ణ కుమారీ ఉపాధి కల్పించటం కోసం కుట్టు మిషన్లో అందించటం సంతోషకరమైన విషయం అన్నారు.వచ్చిన ప్రతి ఒక్కరూ రేగూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిరుపేద మహిళలకు పుట్టినరోజు కుట్టు మిషన్లో అందించడం ఆనందకరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోళ్ళ రాధాకృష్ణ,మాశెట్టి వరప్రసాద్,గుంటుపల్లి దివాకర్ గుప్తా,ఖమ్మం కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్,దోసపాటి చంద్రశేఖర్,వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్బ మన్యం,ఎర్ర కోటేశ్వరరావు,రేగూరి వాసవి,దోసపాటి ఉషారాణి,కొత్త కరుణ తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ తో అంగన్వాడీ టీచర్ పోస్టు భర్తీ చేయండి

## –అధికారులకు విన్నవించుకున్న ముగ్గ వెంకటాపురం గ్రామస్తులు



**కల్లూరు మే 29 (సూర్య న్యూస్):**

మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీ, ఆవాస గ్రామం చైతన్య నగర్ నందు 1,2 అంగన్వాడి సెంటర్ లో టీచర్లుగా పనిచేస్తున్న అత్తునూరి కృష్ణవేణి, కొత్తపల్లి విజయ కుమారి ల పదవి కాలం ముగియడంతో ఆ రెండు సెంటర్లలో అంగన్వాడి టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని ఉన్నతాధికారులు చొరవతో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తే నిరుద్యోగులలో ఎవరికో ఒకరికి ఉపాధి అవకాశం కలుగుతుందని వెంటనే నోటిఫికేషన్ ద్వారా అంగన్వాడీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ముగ్గు వెంకటాపురం గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు. గ్రామంలో దాదాపు 30– 40 మంది అర్హత కలిగిన మహిళలు ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. వీరిలో కొంతమంది మహిళలు భర్తలను కోల్పోయి ఒంటరి జీవనం గడుపుతు న్నారని మరికొందరు భర్తల ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆర్థిక స్థితిగతు లతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముగ్గు వెంకటాపురం సెంటర్ నందు ప్రస్తుతం ఆయా గా కువ్వారపు కృష్ణవేణి భర్త సురేష్ కుమార్, చైతన్య నగర్ సెంటర్ లో వాసం సమత ఆయా గా పనిచేస్తున్నారు. గ్రామంలో విశ్వసనీయ సమాచార మేరకు ఆయా గా పనిచేస్తున్న వారికే టీచర్ పోస్టులు ఇస్తున్నారనే రూమర్ గ్రామంలో విద్యావంతులైన మహిళలలో భయాందోళనకు గురిచేస్తుందని తెలిపారు. ఈ వార్తలో వాస్తమేంతో తెలియదు గాని చర్చ మాత్రం చక్కర్లుకొడుతుంది. దీంతో అప్రమత్తమైన మహిళలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో, ఖమ్మం కలెక్టర్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో నోటిఫికేషన్ విడుదల చేసి మాకు న్యాయం చేయండని విన్నవించుకున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ నియమ నిబంధనల ప్రకారం ఎవరైతే అర్హులో వారికే అంగనవాడి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నట్టు తెలిపారు. ఈ విషయంపై సిడిపిఓ నిర్మలా జ్యోతి నీ వివరణ కోరగా ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీలో రెండు అంగన్వాడీ సెంటర్లు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని బర్తి చేయుటకుగాను తమంతట తాము ఏమి చేయబోమని దీనికి చైర్మన్ జిల్లా కలెక్టర్ కొనసాగుతారని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా ఖాళీలు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. వీటి విషయంలో ఎవరు ఆందోళనకు, అపోహలకు గురి కావద్దని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై

## – ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హైకోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ మాత్రమే ఇస్తుందని తెలిపారు. లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరుపేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందిం చాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## –ఘనంగా టీపీటీఎఫ్ అవిర్భావదినోత్సం




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 28)ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జీ.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం టీపీటీఎఫ్ అవిర్భావ దినోత్స వేడుకలను కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. టీపీటీఎఫ్ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారం చేపట్టగానే హామీ అమలు చేస్తామన్నా సీఎం, హామీలపై స్పందించటం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలు పెండిరగ్ ఉన్నాయని, పీఆర్సీ గడువుదాటిందన్నారు. సీపీఎస్ రద్దుకోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకరాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు పునర్ప్రారంభం లోపే వివిధ యాజమాన్యాల క్రింద పని చేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై జూన్ 9న హైదరాబాద్‌లో జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలఅధ్యక్ష ప్రధానకార్యదర్శులు మల్లం హరీష్, బానోత్ శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ గణపారపు వెంకటేశ్వర్లు, ఊడుగు సుధాకర్, బోడ నాగు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 29 :**

మండల పరిది యర్రబోయినపల్లి గ్రామంలో జరిగిన గొల్లమందల కృష్ణ పిచ్చమ్మ దంపతుల కుమార్తె చిరంజీవి మణి చిరంజీవి ప్రవీణ్ ల వివాహ వేడుక లో మాజీ శాసన సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యం సీ పీ బీరవల్లి రఘు జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ మాజీ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోట్రు కిరణ్ పుసునూరి శ్రీనివాసరావు నల్లగట్ల కోటేశ్వర రావు మాజీ డైరెక్టర్ లు కొంగల లేహం నల్లగట్ల పంతులు నల్లగట్ల ప్రకాశం నల్లగట్ల రవి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్ది ఉపేందర్ రెడ్డి మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

**తిరుమలాయపాలెం :సూర్య మేజర్ న్యూస్**

పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేశారని కొనియాడారు. పాలేరు నియోజకవర్గంలో తన గెలుపునకు శ్రమించారని అలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని పేర్కొన్నారు. ఆయన అకాల మృతి తనకు తీవ్ర మనోవేదనను కలిగించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లి బాబు యాదవ్



**సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండి ఉపేందర్– సుజాతల కూతురు. చి. హాసిని పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి పాల్గొని అక్షింతలు వేసి చిరంజీవిని ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముచ్చటించిన వారు అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రతి ఒక్కరూ భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాజీవ్ యువ వికాసం అర్హులైన వారికి మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయ్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, బండి లక్ష్మీ నర్సు, సామినేని మోహన్ రావు, చల్ల పెద్ద మల్లయ్య వల్లం కొండ బ్రహ్మం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాదు, బాదావత్ నాగరాజు, అంబడిపూడి సత్యం, పల్లె వెంకట రాములు, బత్తుల ఏడుకొండలు, చల్ల చిన్న మల్లయ్య, బంధుమిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-మాజీ ఎమ్మెల్సీ శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్**






**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

స్థానిక బాలాజీ ఎస్టేట్స్ ఆఫీసులో తెలంగాణ గౌడ సంఘం , గోపా సంఘం ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రఘునాధపాలేం గ్రామంలో ఇచ్చిన 29 కుంటల స్థలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొసం జున్ నెలలొ జరగాల్సిన శంకుస్థాపన కార్యక్రమం మరియు బహిరంగ సభను విజయవంతం చేయడానికి తెలంగాణ గౌడ సంఘం మరియు గోపా , ఖమ్మం జిల్లా సమన్వయంతొ సన్నాహక సభను మాజీ ఎమ్మెల్సీ శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సభ లో శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతిని రక్షించడానికి , అభివృద్ధి బాట పట్టటానికి , జాతి పిల్లల భవిష్యత్తు కొసం గౌడ జాతి మొత్తం ఎప్పటికప్పుడు చైతన్యవంతం అవుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వవాయి పాపన్న ఆశయాలను చేజిక్కించు కొనేందుకు ఖమ్మం నగరంలో స్థలం కేటాయించినదని తెలిపారు . ఇప్పుడు ఆ స్థలంలో గౌడ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కొసం అడుగులు పడుతున్న సంగతి అందరి దృష్టిలో ఉన్నదే . ఈ నిర్మాణానికి వచ్చే నేల జూన్ మొదటి వారం కాస్త అటు ఇటుగా శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ , గౌరవనీయులు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , గౌరనీయులు మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , గౌరనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి , గౌరనీయులు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కూమార్ గౌడ్ , గౌరనీయులు తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు శ్రీ పల్లే లక్ష్మణ్ గౌడ్ మరియు గౌరవనీయులు తెలంగాణ గోపా అధ్యక్షులు శ్రీ బండి సాయన్న గౌడ్ పాల్గొనే అవకాశాలు ఉన్నాయి తెలిపారు . జరుగబొయె గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకొవడానికి అందరూ సహకరించాలని కొరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ , చింతలపాటి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి నేహ్రు గౌడ్ , బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి గౌడ్ , గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ , గుడిద శ్రీనివాస్ గౌడ్ , మార్కం లింగయ్య గౌడ్ , గండు యాదగిరి గౌడ్ , పొతగాని వెంకన్న గౌడ్ , అమరగాని వెంకన్న గౌడ్ , బొడపట్ల వెంకన్న గౌడ్ , బిచ్చాల తిరుమల రావు గౌడ్ , డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , యరకల సైదులు గౌడ్ , తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్ మరియు ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుండి గౌడ మరియు గోపా సభ్యులు పాల్గొన్నారు .

# తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలుస్తుంది

## టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

నందమూరి తారకరామారావు 102 జయంతి సందర్భంగా ఖమ్మంలోని బైపాస్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ ఒక ధృవతార అని అన్నారు..ఆయన స్ఫూర్తి అందరం కొనసాగించాలని కోరారు..పేదోడి గుండె ధైర్యం ఎన్టీఆర్ అని చెప్పారు.ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,చింతనిప్పు కృష్ణచైతన్య,తోటకూరి శివయ్య,షేక్ ఇమామ్, సామినేని చైతన్య,బోజెడ్ల రవి కుమార్,దుర్గా,మందడపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'సాహిత్యంలో న్యాయాలు' పుస్తకావిష్కరణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రముఖ రచయిత్రి, తెలుగు ఉపాధ్యాయురాలు, వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు వురిమళ్ల సునంద రచంచిన 'సాహిత్యంలో న్యాయాలు(సునంద భాష్యం) పుస్తకావిష్కరణ ఈ నెల 26న హైదరాబాద్ రాజేంద్ర నగర్ లోని 'శాంతా వసంతా ట్రస్ట్ భవన్ లో జరిగింది. గత మూడు సంవత్సరాలుగా సునంద రాస్తున్న న్యాయాలను 'సాహిత్యంలో న్యాయాలు'(సునంద భాష్యం) పేరుతో ప్రముఖ శాస్త్రవేత్త, శాంతా బయోటెక్ కంపెనీ అధినేత, సాహిత్య పోషకులు, గొప్ప అవదాన్యులు శాంతా వసంతా ట్రస్ట్ నిర్వాహకులు వరప్రసాద్ రెడ్డి పుస్తకంగా ప్రచురించారు. వరప్రసాద్‌రెడ్డి తన మాతా పితరుల సంస్మరణ సభలో ఈ నెల 26న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,ప్రవచన కర్త భారతీయం సత్యవాణి చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఎందరో ప్రముఖ సాహితీ వేత్తలు, వివిధ రంగాలలో నిష్ణాతులైన విద్యావేత్తలు వైద్యులు, సంగీత కళాకారులు, బంధువులు స్నేహితుల సమక్షంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది. ఈ మేరకు వురిమళ్ల సునందకు ఖమ్మం లోని అక్షరాల తోవ సాహిత్య సంస్థతో పాటు వివిధ సాహిత్య సంస్థల మిత్రులు అభినందనలు తెలిపారు.

# పులిపాటి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా హోలీ స్పిరిట్ చారిటబుల్

**-ట్రస్ట్ చైర్మన్ పసలపూడి రమేష్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం కర్ణగిరి చర్చి ప్రాంగణంలో హోలీ స్పిరిట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలను ఆత్మీయ సేవకుల మధ్యలో ఘనంగా నిర్వహించారు . అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు .

ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో హోలీ స్పిరిట్ ట్రస్ట్ చైర్మన్ పసలపూడి రమేష్ ద్వారా ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇనుపనూరి నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో పులిపాటి ప్రసాద్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు , పి ఎస్ ఐ , దానియేలు , యూసఫ్ , శరత్ పాల్ , యేసయ్య , ఏసోబు అనేక మంది సేవకులు పాల్గొన్నారు .

# 30 రోజుల లోపు రావలసిన బకాయి వివరాలు అందించాలి ....

## కో ఆపరేటివ్ సొసైటీ లిక్విడేటర్ అఖిలా బేగం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కో-ఆపరేటివ్ సొసైటీల నుండి రావలసిన నగదు బకాయి వివరాలు 30 రోజుల లోపు అందించాలని కోపరేటివ్ సొసైటీ జూనియర్ ఇన్స్పెక్టర్/ లిక్విడేటర్ ఎస్.డి. అఖిలా బేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రఘునాధపాలెం మండలంలోని పంగిడి ఎస్టీ మహిళ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను అలాగే ఖమ్మంకు చెందిన శ్రీ కనకదుర్గ స్టోన్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, డిస్ట్రిక్ట్ పారామెడికల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ లను లిక్విడేషన్ చేయడానికి తనను లిక్విడేటర్ గా జిల్లా సహకార అధికారి తెలంగాణ సహకార సంఘంలో చట్టం 1964 ప్రకారం నియమించారని తెలిపారు. ఈ మూడు కో ఆపరేటివ్ సొసైటీలకి సంబంధించి ఎవరికైనా నగదు రావాల్సినది ఉంటే తగిన ఆధారాలతో లిక్విడేటర్ కు 30 రోజులలోగా జిల్లా సహకార అధికారి కార్యాలయం, ఖమ్మం పాత డిఆర్డిఏ ఆఫీస్ పక్కన కలిసి సమర్పించాలని లేనియెడల చెల్లింపులు ఏమీ లేవని భావించ బడుతుందని, గడువు లోపు ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే చెల్లింపులకు పరిశీలిస్తామని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9676900083 నందు సంప్రదించాలని అఖిలా బేగం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.